ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 14.06.2024 సమయం 07:05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు జీ7 సదస్సు సందర్భంగా ప్రపంచ నేతలతో వరుస ద్వైపాక్షిక సమావేశాలు జరుపుతారు.
2. జాతీయ భద్రతా సలహాదారుగా అజిత్ దోవల్, ప్రధానమంత్రి ముఖ్య కార్యదర్శిగా డాక్టర్ పీకే మిశ్రా నియమితులయ్యారు.
3. కువైట్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో మరణించిన 45 మంది భారతీయుల మృతదేహాలను ప్రత్యేక విమానంలో ఈరోజు మన దేశానికి తీసుకువస్తారు.
4. ICC పురుషుల T20 ప్రపంచ కప్ క్రికెట్ మ్యాచ్ లో, ఇంగ్లండ్ 8 వికెట్ల తేడాతో ఒమన్‌ను ఓడించి సూపర్ 8 దశకు చేరుకునే అవకాశాలను మెరుగుపర్చుకుంది.

-------

**REV. PM - BILATERAL MEETINGS**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు జీ7 సదస్సు సందర్భంగా ప్రపంచ నేతలతో వరుస ద్వైపాక్షిక సమావేశాలు జరుపుతారు. విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ - ప్రపంచ నాయకులతో మోదీ సమావేశానికి సంబంధించిన వివరాలను సామాజిక మాధ్యమం పోస్టు ద్వారా తెలియచేశారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, బ్రిటన్ ప్రధాని రిషి సునాక్, జర్మనీ ఛాన్సలర్ ఒలాఫ్ స్కోల్జ్, ఇటలీ ప్రధాని జార్జియా మెలోని, జపాన్ ప్రధాని ఫుమియో కిషిడా, ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్ కీ లతో మోదీ ద్వైపాక్షిక

సమావేశాలు జరుపుతారు. వరుసగా మూడవసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత నరేంద్రమోదీ విదేశీ పర్యటనకు వెళ్లడం ఇదే తొలిసారి.

- ఎన్ ఎస్ డి

## PM-DEPARTURE STATEMENT

భారత్ – ఇటలీ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని సుస్థిరపరచుకోవడానికి, ఇండో పసిఫిక్ సముద్రం, మధ్యధరా సముద్ర ప్రాంతంలో సహకారాన్ని పటిష్ట పరచుకోవడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోది అన్నారు. ఇటలీ పర్యటనకు వెళ్ళే ముందు మాట్లాడుతూ ప్రధానమంత్రి జీ 7 అవుట్ రీచ్ శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు తాను ఇటలీ ప్రధానమంత్రి జార్జియా మెలోని ఆహ్వానంపై అపులియా ప్రాంతానికి వెళుతున్నానని చెప్పారు. గత సంవత్సరం ఇటలీ ప్రధానమంత్రి జార్జియా మెలోని జరిపిన రెండు పర్యటనలు ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేశాయని చెప్పారు.

- ఎన్ ఎస్ డి

## LS SPEAKER ELECTION

18వ లోక్‌సభ తొలి సమావేశాలు ఈ నెల 24 నుంచి ప్రారంభం అవుతాయి. 26న లోక్‌సభ స్పీకర్ ఎన్నిక జరుగుతుంది. సమావేశాల సందర్భంగా, కొత్తగా ఎన్నికైన సభ్యులు సభలో ప్రమాణం చేస్తారు.  పార్లమెంటు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. రాష్ట్రపతి ప్రసంగంపై చర్చ కూడా ఈ సమావేశంలోనే జరుగుతుంది. ఈ నెల 27న రాజ్యసభ సమావేశాలు ప్రారంభం అవుతాయి. వచ్చే నెల 3వ తేదీతో పార్లమెంట్ సమావేశాలు ముగుస్తాయి.

- ఎన్ ఎస్ డి

## REV. NSA-APPOINTMENT

జాతీయ భద్రతా సలహాదారుగా అజిత్ దోవల్, ప్రధానమంత్రి ముఖ్య కార్యదర్శిగా డాక్టర్ పీకే మిశ్రాను జూన్ 10 నుంచి మళ్లీ నియమించారు. కేబినెట్ నియామకాల కమిటీ నిన్న ఈ నియామకాలకు ఆమోదం తెలిపింది. మాజీ ఐపిఎస్ అధికారి దోవల్, మాజీ ఐఎఎస్ అధికారి పీకే మిశ్రా నియామకాలు - ప్రధానమంత్రి పదవీకాలంతో పాటు లేదా తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు, కొనసాగుతారని సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల మంత్రిత్వ శాఖ తెలిపింది. దోవల్ , మిశ్రా ఇద్దరికీ తమ పదవీ కాలంలో ప్రాధాన్యత ప్రాతిపదికన క్యాబినెట్ మంత్రి హోదాను కేటాయిస్తారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారులు అమిత్ ఖర్, తరుణ్ కపూర్‌లను ప్రధానమంత్రిగా సలహాదారులుగా నియమించేందుకు కూడా కమిటీ ఆమోదం తెలిపింది.

- ఎన్ ఎస్ డి

## KUWAIT FIRE

కువైట్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో మరణించిన 45 మంది భారత పౌరుల మృతదేహాలను ప్రత్యేక విమానంలో ఈరోజు మన దేశానికి తీసుకువస్తారు. ఈరోజు ఉదయం ఢిల్లీకి వెళ్లే ముందు ప్రత్యేక విమానం కొచ్చిలో ల్యాండ్ అవుతుందని - కువైట్‌లోని భారత రాయబార కార్యాలయం ఒక ప్రకటనలో తెలియచేసింది. మరణించిన వారిలో 23 మంది కేరళ, ఏడుగురు తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్ ల నుండి ముగ్గురేసి, ఒడిశా నుండి ఇద్దరు, బీహార్, పంజాబ్, కర్ణాటక, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, హర్యానా నుండి ఒక్కొక్కరు ఉన్నారు.

విదేశాంగశాఖ సహాయ మంత్రి, కీర్తి వర్ధన్ సింగ్ నిన్న కువైట్ చేరుకున్నారు. మరణించిన వారి మృత దేహాలను త్వరగా స్వదేశానికి రప్పించడంతో పాటు, అగ్ని ప్రమాదంలో గాయపడిన వారి బాగోగులను కువైట్ ప్రభుత్వాన్ని అడిగి తెలుసుకున్నారు. మొన్న బుధవారం కువైట్ లోని మంగఫ్ ప్రాంతంలో ఉన్న గృహ సదుపాయంలో అగ్నిప్రమాదం జరిగిన భవనంలో ఉన్న

176 మంది భారతీయ కార్మికులలో, 45 మంది మరణించారు. 33 మంది ఆసుపత్రుల్లో ఉన్నారు. మిగిలిన వారు సురక్షితంగా ఉన్నట్లు తెలియవచ్చింది.
మంత్రి అక్కడికి చేరుకున్న వెంటనే గాయపడిన భారతీయులు చికిత్స పొందుతున్న ఆసుపత్రులను సందర్శించి వారితో సంభాషించారు. రోగులందరూ సురక్షితంగా ఉన్నారని, వారి ఆరోగ్య పరిస్థితిని బట్టి డిశ్చార్జ్ చేస్తామని ఆసుపత్రి అధికారులు తెలిపారు.

- ఎన్ ఎస్ డి

## ORACLE - INDIAN STUDENTS

క్లౌడ్ మేజర్ ఒరాకిల్ సంస్థ – రెండు లక్షల మంది భారతీయ విద్యార్థులకు క్లౌడ్, డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇతర అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలలో శిక్షణ ఇస్తామని ప్రకటించింది. ఒరాకిల్ సంస్థ, తమిళనాడు స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ - TNSDC రాష్ట్రంలోని విద్యార్థులకు ఉపాధి ఆధారిత శిక్షణను అందించడానికి నాన్ ముధల్వాన్ అనే రాష్ట్ర భారీ నైపుణ్యం పెంపుదల కార్యక్రమం కింద ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించాయి. ఉపాధ్యాయులు, విద్యావేత్తలు క్యాంపస్‌లో శిక్షణను అందిస్తారు. ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినప్పటి నుండి, రాష్ట్రవ్యాప్తంగా 900 కంటే ఎక్కువ కళాశాలల నుండి ఇంజనీరింగ్, ఆర్ట్స్ అండ్ సైన్స్ విభాగాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న 60,000 మంది విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొనడానికి నమోదు చేసుకున్నారు.

- ఎన్ ఎస్ డి

## REV. T-20 WORLD CUP

ICC పురుషుల T20 ప్రపంచ కప్ క్రికెట్‌లో, ఇంగ్లండ్ ఎనిమిది వికెట్ల తేడాతో ఒమన్‌ను ఓడించి సూపర్ 8 దశకు చేరుకునే అవకాశాలను మెరుగుపర్చుకుంది. గత రాత్రి నార్త్ సౌండ్ ఆంటిగ్వాలోని - సర్ వివియన్ రిచర్డ్స్ స్టేడియంలో మొదట బ్యాటింగ్ చేపట్టిన ఒమన్ 47 పరుగులకు ఆలౌట్ అయింది. తదుపరి బ్యాటింగ్ చేపట్టిన ఇంగ్లండ్ 19 బంతుల్లో లక్ష్యాన్ని

ఛేదించింది. 11 పరుగులిచ్చి 4 వికెట్లు పడగొట్టిన ఆదిల్ రషీద్ - ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచాడు. కింగ్స్ టౌన్‌లోని సెయింట్ విన్సెంట్‌లో జరిగిన మరో మ్యాచ్‌లో బంగ్లాదేశ్ - 25 పరుగుల తేడాతో - నెదర్లాండ్స్ పై విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 20 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 159 పరుగులు చేసింది. 160 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన నెదర్లాండ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 134 పరుగులు మాత్రమే చేయగలిగింది. 46 బంతుల్లో 64 పరుగులు చేసిన షకీబ్ అల్ హసన్ - ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా - నిలిచాడు. కాగా ఈరోజు ఫ్లోరిడాలో యునైటెడ్ స్టేట్స్ - ఐర్లాండ్‌తో తలపడుతుంది. గెలుపొందిన జట్టుకు సూపర్ 8లో స్థానం దక్కుతుంది. భారతదేశం కంటే దిగువన ఉన్న USA - ప్రస్తుతం గ్రూప్ Aలో రెండవ స్థానంలో ఉండగా, పాకిస్తాన్ మూడవ స్థానంలో ఉంది.

- ఎన్ ఎస్ డి

**ORACLE - INDIAN STUDENTS**

Cloud major Oracle has announced that it would support the training of two lakh students in India in Cloud, data science, Artificial Intelligence (AI), and other emerging technologies. The company and Tamil Nadu Skill Development Corporation (TNSDC) have launched a specialised programme under the state's massive skill enhancement initiative, Naan Mudhalvan, to provide employment-linked training to students in the state.  Teachers and academicians will deliver the training as part of the curriculum on campus. Specific modules will be offered as a digital learning experience through Oracle MyLearn. The programme will provide students and professionals with a foundation in Cloud computing and a better understanding of other core concepts such as AI, Machine Learning (ML), data science or blockchain, the company said. Since the introduction of this initiative, over 60,000 students representing engineering, arts, and science streams from more than 900 colleges across the state have registered to participate in the programme.

**LS SPEAKER ELECTION**

Election of Lok Sabha Speaker will be held on 26th of June. First Session of 18th Lok Sabha will convene from 24th of this month. During the session, oath and affirmation of newly elected members will take place. President Droupadi Murmu's address to the joint sitting of the Lok Sabha and the Rajya Sabha and discussion on her address will also be held in this session. The session of Rajya Sabha will commence on 27th of this month. The Parliament session will conclude on the 3rd of next month.

**REV. NSA-APPOINTMENT**

Ajit Doval has been reappointed as the National Security Advisor and Dr PK Mishra as the Principal Secretary to the Prime Minister with effect from June 10. The Appointments Committee of the Cabinet has approved the appointments yesterday. The Ministry of Personnel, Public Grievances and Pensions said that the appointments of Former IPS Mr Doval and Former IAS Mr Mishra will be co-terminus with the term of the Prime Minister or until further orders, whichever is earlier. Both Mr Doval and Mr Mishra will be assigned the rank of a cabinet minister in the table of precedence during their term in office. The committee has also approved the appointment of Retired IAS officers Amit Khare and Tarun Kapoor as advisors to Prime Minister. The appointments of both officers will be in the rank and scale of secretary to Government for a period of two years with effect from **10th June** or until further orders, whichever is earlier. These appointments will be on a contract basis as per usual terms and conditions as applicable. After the appointment, Mr Doval called on Defence Minister Rajnath Singh in New Delhi yesterday.

**REV. T-20 WORLD CUP**

In the ICC Men's T20 World Cup Cricket, England defeated Oman by eight wickets to keep their hopes of reaching the Super Eight stage alive. We have a report:

***After being asked to bat first at the Sir Vivian Richards Stadium in North Sound Antigua last night, Oman struggled to find any rhythm, and eventually got all out for 47 runs. In reply, skipper Jos Buttler took the responsibility on his shoulders and helped chase the target in just 19 balls. Adil Rashid was declared Player of the Match for his brilliant spell of 4 wickets for 11 runs. In another match, Bangladesh beat Netherlands by 25 runs at St Vincent in Kingstown. Put into bat first, Bangladesh posted 159 runs for the loss of five wickets in 20 overs. Chasing 160, Netherlands could score only 134 for 8 in the stipulated 20 overs. Shakib Al Hasan won the Player of the Match for his crucial knock of 64 runs from 46 balls.***

***Today, the spotlight will be on the second match of the day, where the United States will clash with Ireland in Florida. A victory would secure them a coveted spot in the Super 8, while simultaneously dimming Pakistan's hopes of advancing to the next round. Positioned just below India, the USA currently holds the second spot in Group A, while Pakistan stands third. Aishwarya Rai Nigam, Akashvani News, New Delhi.***

**MANIK/CB/VISHNU/0505**

**KUWAIT FIRE**

India will bring back the mortal remains of 45 of its nationals killed in a devastating fire in Kuwait by a special flight today. In a statement, Indian Embassy in Kuwait said, the special flight will land in Kochi this morning, before heading for Delhi. Most of the deceased are from Kerala (23), followed by seven from Tamil Nadu, three each from Andhra Pradesh and Uttar Pradesh, two from Odisha, and one each from Bihar, Punjab, Karnataka, Maharashtra, West Bengal, Jharkhand, and Haryana.

Minister of State for External Affairs, Kirti Vardhan Singh reached Kuwait yesterday to coordinate with the Kuwaiti government for the early repatriation of the mortal remains of the deceased as well as to ensure the well-being of those injured in the tragic fire

incident at a labour housing facility in the Mangaf area on Wednesday.

Out of the 176 Indian workers in the housing facility, 45 have died, while 33 are hospitalised and the rest are reportedly safe. Immediately upon his arrival, the Minister visited five hospitals, where the injured Indians are being treated, and interacted with them. According to hospital authorities, all the patients are reportedly safe and will be discharged gradually progressively depending on their medical condition.

**REV. PM - BILATERAL MEETINGS**

Prime Minister Narendra Modi will hold a series of bilateral meetings with world leaders on the sidelines of G7 Summit today. **In a video posted on social media, External Affairs Ministry Spokesperson Randhir Jaiswal gave the details of Mr Modi's engagements with the world leaders.**

**(S/B - Randhir Jaiswal)**

Mr Modi is scheduled to hold bilateral meetings with French President Emmanuel Macron, UK Prime Minister Rishi Sunak, German Chancellor Olaf Scholz, Italy's Prime Minister Georgia Meloni, Japanese PM Fumio Kishida and Ukrainian President Volodymyr Zelensky. This is Prime Minister Modi's first overseas visit after assuming office for the third consecutive term.